నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
బుధవారం 23, జూలై 2025 పేజీలు - 8



# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సీఎస్ రామకృష్ణారావు, ఇతర కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాల న్నారు. ఆగష్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు దగ్గరలోని రీచ్‌ల నుండి ఉచిత ఇసుక ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని, సమస్యలు పునరావృతం కాకుండా




చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సులో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వే నెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్, అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్‌కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగష్టు 15వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. సాదాబై నామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పు కోసం వేచిచూడ కుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్ధిదారుల వివరాలను ఈనెల 30వ తేదీలోగా ప్రభు త్వానికి పంపించాలని కలెక్ట ర్లకు సూచించారు. ఈనెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిపిఓలకు, జెఎన్‌టియు ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసి పరీక్ష సజావుగా నిర్వహించాలన్నారు.

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేదవానికి ఏ సమస్య రాకూడదు..**

పేదవాని సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మేస్త్రీ ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, ఇనుము విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. అలాగే ధరల నియంత్రణ కమిటి చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్..**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం, విద్య అందించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్లు పరిశీలించాలని సూచించారు. మంచి భోజనం, మంచి విద్య, పరిశుభ్రత ఉంటుందని తల్లిదండ్రులు నమ్మే విధంగా వసతి గృహాలు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. నెలలో ఒక్క హాలిడే రోజు జిల్లా కలెక్టర్,

మిగతా 3లో

### మానవ అక్రమ రవాణా చేస్తూ వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్న

# 8 మంది నిందితులను అరెస్టు

### 36 మంది బాధితులు, అందులో 4 బాల కార్మికులు

### వివరాలు వెల్లడించిన నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర

నల్లగొండ, మేజర్‌న్యూస్ : గత కొంతకాలంగా కృష్ణానది పరివాహక ప్రాంతంలో కొందరు చేపల వ్యాపారం చేసే వ్యక్తులు అక్రమంగా ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్‌ఘడ్ మధ్యప్రదేశ్ బీహార్ ఒడిస్సా ఇతర రాష్ట్రాల నుండి వ్యక్తులను రవాణా చేసుకొని వారితో వెట్టి చాకిరి

మిగతా 3లో






# వన మహోత్సవం కింద మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలి

### - జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుక వివరాల పై నివేదిక సమర్పించాలి

### - రెసిడెన్సియల్ పాఠశాలల్లో శానిటేషన్, ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

పారిశుద్ధ్యం, ఆరోగ్య విషయాల పై రెసిడెన్షియల్ పాఠశాల స్థాయి మొదలుకొని మండల, జిల్లా స్థాయిలో శానిటేషన్, హెల్త్ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఆయా అంశాలపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఈ అంశంపై ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రత్యకించి ఈత చెట్లు ఎక్కువగా నాటాలని ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుక వివరాలపై తక్షణమే నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్‌ను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెంచాలన్నారు. స్టోన్ క్రషర్ ధరలు నిర్ధారించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్‌ను ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలల పరిధిలో పారిశుద్ధం, ఆరోగ్యానికి సంబంధించి జిల్లా, మండల, పాఠశాల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయా సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలల్లో అత్యవసరమైన సివిల్ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని ఆర్సిఓలను ఆదేశించారు. ఆయా పాఠశాలలకు గుడ్ల సరఫరా విషయమై శుక్రవారం నాటికి టెండర్లను పూర్తిచేయాలని, అలాగే సంక్షేమ శాఖకు సంబంధించి ఎయిడ్స్ అప్లియన్సెస్ విషయంలో వివరాలు సమర్పించాలని సంక్షేమ అధికారిని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులలో సాధ్యమైనన్ని ఆగస్టు 14 వరకు పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మిండ్లకు సంబంధించి కొన్ని

మిగతా 3లో

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం గుంజలూరు స్టేజి వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట, ముత్యాళ్ళమ్మ గుడి బజారు, కృష్ణ టాకీస్ రోడ్డుకు చెందిన నూకల సత్యనారాయణ (65) అదే బజారుకు చెందిన అనిల్‌తో కలిసి అతని యొక్క ట్రాలీ ఆటోతో పాత ఇనుప సామాన్లు తిరుమలగిరి వైపు గ్రామాలలో కొని ఉదయం 8 గంటల సమయంలో గుంజలూరు స్టేజి వద్దకు వచ్చే సరికి వెనుక నుండి అనగా విజయవాడ వైపు నుండి కారు డ్రైవర్ అతి వేగముగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ ఆటోను ఢీకొట్టడంతో ఆటో బోల్తాపడి ఆటోలో ఉన్న సత్యనారాయణకు రెండు కాళ్లు నుజ్జు అయ్యి అక్కడికి అక్కడే మృతి చెందినట్లు వివరించారు. అనిల్‌కు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు చివ్వెంల ఎస్సై రత్నం కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు.

# కొమరబండ వద్ద రహదారి పై దగ్ధమైన కారు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ వై జంక్షన్ సమీపంలో హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు కల్వర్టును ఢీకొట్టడంతో మంటలు చెలరేగి దగ్ధం అయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఆ సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉండగా స్వల్ప గాయాలతో వారు బయటపడటంతో ప్రాణ నష్టం తప్పింది. కారులో మంటలు అంటుకోగానే ఫైర్ స్టేషన్‌కు స్థానికులు సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడికివచ్చినఫైర్ సిబ్బందిమంటలు అదుపులోకి తీసుకొచ్చారు. కాగా కారు ప్రమాదానికి గురై మంటలు వ్యాపించడంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్మగూడ బోజ్యా తండాలో చోటుచేసుకుంది. ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బోజ్యా తండాకు చెందిన కరంటోతు అనిల్ తన భార్య మంజుల వేధింపులు భరించలేక మంగళవారం 6 గంటల సమయంలో అదే గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన తెలిపారు. మృతుడి తల్లి కమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. అందులో భాగంగా కొత్తగా దరఖాస్తు చేస్తున్న రేషన్ కార్డుదారులకు నేడు మర్రిగూడ మండల కేంద్రంలోని గుమ్మకొండ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ఉచిత బస్సు పథకం ప్రయాణం ద్వారా 2 కోట్ల మంది ప్రయాణించారని అన్ని బస్సు డిపోల్లో వేడుకలు చేయాలని సూచించారు.

***మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...***

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆహార సమస్యలపై ఎక్కడో ఒకచోట సమస్యలు తలెత్తుతున్నాయని, డైట్ సప్లయర్‌లతో జిల్లా కలెక్టర్లు సమావేశం నిర్వహించాలని తెలిపారు. పప్పులు, కూరగాయలు, మాంసం లాంటి వాటిని తనిఖీలు పక్కాగా చేస్తూ నాణ్యత పాటించేలా చూడాలని అన్నారు. ప్రభు త్వం విద్యార్థుల సంక్షేమానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని ప్రభుత్వ లక్ష్యం మేర పని చేయాలని తెలిపారు. మెడికల్ డిపార్టుమెంట్ వారు నెలలో ఒక్కసారి కచ్చితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.

***మంత్రి కొండా సురేఖ...***

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మొక్కలు నాటు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలన్నారు. అర్బన్ పార్కులను అభివృద్ధి చేయాలని తెలిపారు. వన మహోత్సవంలో పెద్ద మొక్కలు నాటాలని తెలిపారు. గత సంవత్సరం 95 శాతం లక్ష్యాన్ని సాధించామని ఈ సంవత్సరం నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అందుకు షెడ్యూల్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్.. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో ఫుడ్ సేఫ్టీ, ఆహార నాణ్యత, శానిటేషన్‌లపై కమిటీలు ఏర్పాటు చేయాలని, జిల్లా అధికారులు నెలకి ఒక్కసారి హాస్టల్స్‌లో నిద్రించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, హాస్టల్స్‌లోని ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని సూచించారు. హాస్టల్ గ్రౌండ్లో పాములు రాకుండా గడ్డి తీసేసి శుభ్రం చేయాలని తెలిపారు. లైసెన్స్ సర్వేయర్లకి, గ్రామ పాలనాధికారులకి జూలై 27న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ప్రభుత్వ భూముల వివరాలు పంపాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకి సంబంధించి వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకి దగ్గరలో ఇసుక ఉచితంగా అందజేయాలని, అలాగే లబ్ధిదారుల అకౌంట్, ఆధార్‌లలో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసి వారికి నగదు జమ చేయాలని సూచించారు. వనమహోత్సవంకి శాఖల వారీగా పెద్దఎత్తున మొక్కలు నాటాలని, పాఠశాలల్లో, దేవాలయాలల్లో, సంక్షేమ హాస్టల్‌లోని గుర్తించిన భూములలో గుంటలు తీయాలన్నారు. సిఎంఆర్‌కి సంబంధించి పౌర సరఫరాల శాఖ అధికారులు ప్రతి మిల్లు తనిఖీ చేసి సిఎంఆర్ వేగవంతం చేయాలని సూచించారు. నిరుద్యోగ యువత కొరకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా శిక్షణ ఇవ్వటం జరుగుతుందని జిల్లాలోని పరిశ్రమలు సందర్శించి వారికి ఏ ఏ శాఖలో ఎంత మంది అవసరం ఉందో గుర్తించి యువతకి శిక్షణ ఇవ్వాలని అధికారికి సూచించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, హౌసింగ్ పిడి సిద్దార్థ, ఇండస్ట్రీయల్ అధికారి సీతారాం నాయక్, ఎస్ఓ మోహన్‌బాబు, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి, లత, డిసిఓలు, ఆర్‌సిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 8 మంది నిందితులను అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

చేయించుకుని ఎలాంటి జీతాలు ఇవ్వకుండా వాళ్లను భయానికి గురి చేస్తూ పని వేళలు పాటించకుండా మానసిక వేదనకు గురి చేశారని అధిక మొత్తంలో డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో వారితో చేపలు పట్టిస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటున్న వ్యక్తుల చర నుండి 36 మంది బాధితులకు విముక్తి కలిగించినట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు అమాయకులైన ప్రజలు నిరుద్యోగులకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో నెలకు 15000 జీతం రోజుకు రెండు గంటల పని మాత్రమే అని మాయమాటలు చెప్పి ఈ ఘాతుకానికి నిందితులు పాల్పడ్డారని స్పష్టం చేశారు నిరుద్యోగులు ప్రజలు ఇలాంటి వ్యక్తుల మాటలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ రెవెన్యూ చైల్డ్ వెల్ఫేర్ ఇతర అధికారుల సమన్వ యంతో బృందాలుగా ఏర్పడి నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన వివరించారు. ఈ ఆపరేషన్‌ను దేవరకొండ ఎస్పీ మౌనిక, పర్యవేక్షణలో డిండి, కొండమల్లేపల్లి సిఐలు, గుడిపల్లి, నేరేడుగుమ్మ, గుర్రంపోడు ఎస్ఐలు, రెవిన్యూ చైల్డ్ వెల్ఫేర్ సిడబ్ల్యూ సి పోలీస్ స్టేషన్ సిబ్బంది మహేష్ రాజు ప్రశాంత్ నరేందర్ రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# వన మహోత్సవం కింద మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలలో ఇసుక. ఇబ్బంది ఉందని, ఇసుక అందుబాటులో ఉన్న జిల్లాలు ఇతర జిల్లాలకు ఇసుక సరఫరా చేయాలని చెప్పారు. ఇసుకకరణంగా ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లు ఆగరాదన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలనే ఎంపిక చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్దిదారులను గుర్తించాలన్నారు. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల ఉచిత బస్సు పథకం కింద 200 కోట్ల మహిళలు ప్రయాణం చేసి 6700 కోట్లు చెల్లించిన సందర్భంగా ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహించాలన్నారు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వనమహోత్సవం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటలన్నారు.పెద్ద మొక్కలు నాటాలన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఎయిడ్స్ అప్లయెన్సెస్ కై లబ్ధిదారులను గుర్తించి జాబితా పంపాలన్నారు. అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ్ అమిత్, సంబంధిత జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫెరెన్సుకు హాజరయ్యారు.

ఫోటోరైటప్ : పరిశీలిస్తున్న క్లూస్ టీం దృశ్యం (22ఎస్ఆర్‌పిటి06)

# బంగారం దొంగిలించిన దొంగల ఇంటిని గుర్తించిన పోలీసులు

## జనం మధ్యలో ఉంటూ రెక్కీ నిర్వహించినట్లు గుర్తింపు

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : బంగారం దొంగిలించిన దొంగల ఇంటిని సూర్యాపేట పోలీసులు గుర్తించినట్లుగా తెలుస్తుంది. యుపికి చెందిన ఐదుగురు జనం మధ్యలో ఉంటూ రెక్కీ నిర్వహించి పథకం ప్రకారం దొంగతనం చేసినట్లుగా అనుమానిస్తున్నారు. గత ఆదివారం రాత్రి సాయి సంతోషి జ్యూవెలరీ షాపులో రూ. 17కోట్ల విలువ చేసే సుమారు 18 కేజీల బంగారం దొంగతనం కేసు ఒక కొలిక్కి వచ్చినట్లుగా నిర్ధారణ అవుతుంది. బంగారం షాపుకి 100 మీటర్ల దూరంలోని ఒక పాత ఇంట్లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు వ్యక్తులు గత రెండు నెలలుగా నివాసం ఉన్నట్లుగా పోలీసులకు స్థానికులు మంగళవారం సమాచారం ఇచ్చారు. దొంగతనం జరిగిన తరువాత నుండి ఆ ఇంట్లో ఎవరు కనిపించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు స్థానికులు మేజర్‌న్యూస్‌కు వివరించారు. వారు రెండు నెలల క్రితం ఇంటిని అద్దెకు తీసుకున్నా, గత పది రోజులుగా ఆ ఇంట్లోనే నివాసం ఉంటున్నారని తెలిపారు. వారిని ప్రశ్నించగా హైటెక్ బస్టాండ్ వద్ద పాస్ట్‌ఫుడ్ సెంటర్‌ని ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగించడం కోసం వచ్చినట్లు చెప్పారన్నారు. ఐదుగురు ఉన్న టీంలో అర్ధరాత్రి వరకు ఇద్దరూ బయట కూర్చొని ఉండేవారని, మరో ఇద్దరు పాదాలకు షూ వేసుకొని అటు ఇటు తిరిగేవారని తెలిపారు. దొంగతనం జరిగిన రాత్రి నుండి ఎవరు కనపడడం లేదన్నారు. పోలీసులు ఇంటిని తనిఖీ చేయగా ఆ ఇంట్లో చిన్న చిన్న బంగారం పూసలు, ఒక చాప మాత్రమే ఉన్నట్లుగా గుర్తించారు. దొంగతనానికి గురైన షాపులో ఉన్న వేలిముద్రలు, వారు నివాసం ఉన్న ఇంటి తలుపుల గోడలపై క్లూస్ టీమ్స్, ఫోరెన్సిక్ టీంలు తనిఖీలు నిర్వహించాయి. దీంతో పోలీసుల కేసులో ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది.

# ఆర్యవైశ్య అన్నదాన సత్రానికి రూ. 25,116ల అందచేత



హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ : స్థానిక వాసవి, వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా మంగళవారం నియోజకవర్గ పరిధిలోని మట్టపల్లిల్లో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రానికి రూ.25,116 అందచేశారు.అదే విధంగా 16 మంది స్వీపర్లు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిపిరిశెట్టి ప్రవళికహరీష్, చల్లా నిత్యశ్రీ,కరాలపాటి ఈశ్వరమ్మ పారారావు, చిల్లంచర్ల గీత,సోమిశెట్టి స్రవంతి, ఆరేటి వెంకటలక్ష్మి, వీరవెలి పద్మావతి,చేపూరి పావని, కామిశెట్టి జయమ్మ పాల్గొన్నారు.

# ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ అసమర్ధ పాలనకు నిదర్శనం

## – స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

## – బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః రాష్ట్రంలో సర్పంచ్, ఎంపిటిసీల పదవీకాలం ముగిసి ఏడాదిన్నర గడుస్తున్నప్పటికి ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనకు నిదర్శనమని బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌నభీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల ఎన్నికల సన్నాహాక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సకాలంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడం వలన గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రూ.1170 కోట్లు రాకుండా పోయాయి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా విస్మరించిందన్నారు. జాతీయ నాయకుల్ని తీసుక వచ్చి డిక్లరేషన్లు ప్రకటించి ఒక్కటి నెరవేర్చలేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగే పరిస్థితి లేదన్నారు.బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సమాయత్తమై సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి సత్తాను చాటాలన్నారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకవెళ్లి నాటి కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ ప్రతిపాదన తెచ్చి బీసీలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు.కాంగ్రె స్ పార్టీలో వర్గపోరు తీవ్రస్థాయిలో ఉందని సిఎం సీటు నుండి ఎప్పుడు గద్దె దించుతారోనని రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. కష్టకాలంలో పార్టీని వదిలేసి వేరే పార్టీలో చేరిన వారిని తిరిగాఇ చేర్చుకునే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కెవిఎన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్,మాజీ సర్పంచ్‌లు గుజ్జుల సుజాతఅంజిరెడ్డి,షేక్ అలీ, కీత జయమ్మ ధనమూర్తి,పత్తిపాటి రమ్యానాగరాజు,గల్లా సైదులు, అద్దంకి సైదేశ్వరరావు,పల్లె నాగిరెడ్డి,మాజీ ఎంపిటిసి చీకూరి రాజారావు, మాజీ వైస్ ఎంపిపి మల్లేపల్లి వీరబాబు, కామిశెట్టి వెంకటేశ్వర్లు,సారెడ్డి భాస్కర్ రెడ్డి,సామల మట్టారెడ్డి, కట్ట సతీష్, లింగారెడ్డి, ముక్కెర్ల మట్టయ్య, నరసింహారావు, గోలి శ్రీను, వీరమల్ల సుందరయ్య,మాద్గుల పరుశరాం, అశోక్, దుగ్గి నరసింహారావు, ముజీబ్, గండు సైదులు, జింకల శ్రీనివాస్, సామల బ్రహ్మరెడ్డి పాల్గొన్నారు.



## మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా

# 10 కోట్ల 30 లక్షల 2,864 మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు

## జిల్లా ప్రాంతీయ మేనేజర్ కే.జానీరెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేసిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నల్గొండ రీజియన్ పరిధిలో ఇప్పటివరకు 10 కోట్ల 31 లక్షల 28640 మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేసి 502 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు నల్గొండ జిల్లా ప్రాంతీయ మేనేజర్ కే.జానిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు బస్సులలో ప్రయాణం చేసి సుమారు 6700 కోట్ల రూపాయల లబ్ధి పొందిన సందర్భంగా ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంబరాలలో భాగంగా నల్గొండ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల పరిధిలో సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంబరాలలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందని, అంతేకాక బస్సులలో రెగ్యులర్ గా ప్రయాణించే ఐదుగురు మహిళలను గుర్తించి వారికి సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు. నల్గొండ రీజియన్ పరిధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉచిత బస్సు ప్రయాణం పథకం కొనసాగుతున్నదని, మహిళల ఆర్థిక సాధికారతలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుందని, మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయడం వల్ల వారి కుటుంబాలకు పరోక్షంగా ఉపయోగపడుతున్నారని తెలిపారు. ఆయా డిపోల ద్వారా ఉచిత ప్రయాణం చేసిన మహిళల వివరాలు, లబ్ధి పొందిన లబ్ధి వివరాలను రీజనల్ మేనేజర్ తెలియజేస్తూ దేవరకొండ డిపో పరిధిలో కోటి 96, మంది ప్రయాణం చేశారని, నల్గొండ డిపో పరిధిలో కోటి 53 లక్షల 52,391 మంది, మిర్యాలగూడ డిపో పరిధిలో కోటి 54 లక్షల 85,729 మంది, నార్కెట్ పల్లి డిపో పరిధిలో 36 లక్షల 25576 మంది, మొత్తం నల్గొండ జిల్లాలో 5,44,0 9149 మంది మహిళ ప్రయాణికులు ఉచితంగా బస్సు ప్రయాణం చేసినట్లు తెలిపారు. సూర్యాపేట డిపో పరిధిలో రెండు కోట్ల పది లక్షల మంది, కోదాడ డిపో పరిధిలో కోటి 25 లక్షల మంది, సూర్యాపేట జిల్లా మొత్తంలో మూడు కోట్ల 35 లక్షల మంది మహిళలు ప్రయాణించారని తెలిపారు. యాదగిరిగుట్ట డిపో పరిధిలో కోటి 54 లక్షల 25 వేల మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. నల్గొండ రీజియన్ పరిధిలో 10 కోట్ల 31 లక్షల 28640 మంది మహిళా ప్రయాణికులు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, తద్వారా 502 కోట్ల రూపాయల లబ్ధి పొందినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా 23న ఆయా డిపోల పరిధిలో సంబరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## నేడు మైనార్టీ గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాల నందు బుధవారం సాయంత్రం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఇంఛార్జి చైర్మన్, సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణచౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్,అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషానరీనతో పలువురు న్యాయ వాదులు పాల్గొని విద్యార్థినులకు వివిధ చట్టాలపై అవగాహన కలిగిస్తారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# న్యాయవాది మృతికి సంతాపం





కోదాడ, మేజర్‌న్యూస్ : యువ న్యాయవాది యాతాకుల క్రాంతి మరణానికి సంతాప సూచికగా మంగళవారం కోదాడ కోర్టులో జడ్జిలు కోర్టు రిఫరెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ మాట్లాడుతూ క్రాంతి మంచి భవిష్యత్తు ఉన్న యువ న్యాయవాదన్నారు. ఆమె అకాల మరణం ఆమె కుటుంబానికి తీరని లోటన్నారు. ఆమె చిన్నప్పటి నుండి లాయర్ కావాలనే ఆలోచనతో చదివి, ఇంకా ఎంతో స్థాయికి ఎదగాలని కోరుకున్నారని కానీ అర్ధంతరంగా అనారోగ్యంతో మరణించడం భాధాకరమన్నారు. న్యాయవాదులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ముందుగా ఒక నిముషం మౌనం పాటించి, జడ్జిలు 30 నిముషాలు పెన్ డౌన్ చేసి ఘన నివాళులు అర్పించారు. తర్వాత బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్లలక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ క్రాంతి తండ్రి కోర్టు ఉద్యోగం చేస్తూ కూతురు ఉన్నత చదువులు చదివించారని, ఆమెను కోర్టు ఆఫీసర్ గా చూడాలనుకున్నప్పటికి చిన్న వయసులోనే చనిపోవడం బాధాకరమన్నారు. ఆమె కుటుంబానికి బార్ అసోసియేషన్ అండగా ఉంటుందని చెప్పారు. ఆమె మరణానికి సంతాప సూచికగా ఒకరోజు విధులకు దూరంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి, ఎస్.రాధాకృష్ణ మూర్తి,మేకల వెంకట్రావు, టి హనుమంతరావు, ఎస్.శరత్ బాబు, చింతకుంట్ల రామిరెడ్డి, గట్ల నర్సింహారావు,ఈదుల కృష్ణయ్య,వి రంగారావు, రంజాన్ పాషా, కొండల్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సుధాకర్, వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, కరీం, హుస్సేన్, నవీన్, చలం, మురళి,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పిఎసిఎస్ యూరియా గోదామును ఆకస్మికంగా సబ్ కలెక్టర్ తనిఖీ



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : మిర్యాలగూడ మండల కేంద్రంలోని పిఏసిఎస్ గోదామును మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సొసైటీ వారు స్టాక్ బోర్డు స్టాక్ రిజిస్టర్ తప్పకుండా నమోదు చేయాలని రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని రైతులకు యూరియాను ఇవ్వాలని కోరారు. రైతులతో మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కడ లేదని యూరియా గురించి ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని సూచించారు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు యూరియాని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వారి వెంట మండల వ్యవసాయ అధికారి మిర్యాలగూడ ఏడిఐ ఇన్చార్జి సైదానాయక్, మిర్యాలగూడ మండల తహసిల్దార్ సురేష్ పాల్గొన్నారు.



# వర్షాల నేపథ్యంలో మండల అధికారుల సమీక్ష సమావేశం



నూతనకల్, మేజర్‌న్యూస్ : రానున్న వర్షాల నేపథ్యంలో మండల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించినట్లు మండల తహసిల్దార్ శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఒకటి రెండు రోజులలో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్నందున మండల అధికారులంతా గ్రామాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు అధికారులతో దిశా నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. చెరువులు ఎంతవరకు నిండినవి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామాలలో శానిటేషన్, ఆరోగ్యం, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలపై సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి సునీత, ఎంపీ ఓ శశికళ, ఎస్ హెచ్ ఓ, ఎం ఏ ఓ, మెడికల్ ఆఫీసర్, పి ఆర్ ఏ ఈ, ఇరిగేషన్ ఏఈ, హౌసింగ్ ఏఈ,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దాశరథి కృష్ణమాచార్య జయంతి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలోని బస్టాండ్ వద్ద పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఆయుధంగా చేసుకుని తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప పోరాట యోధుడు, ప్రజల కవి అని ఆయన రచనలు నాటి సమాజాన్ని మేల్కొలిపి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడేందుకు దోహదం చేశాయని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజల కవి దాశరథి కృష్ణమాచార్య అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కందుల మదన్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, నీలా ప్రభాకర్, రమావత్ చెన్నా నాయక్, రామవత్ కళ్యాణ్ నాయక్, గురజాల రాకేష్,ఇరిగి సోమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కవి ధాశరధి కృష్ణమాచార్య శతజయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్‌లు కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతుకను తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి కృష్ణమాచార్య అని వారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, తక్కెళ్ల నాగార్జున, పంగా నరసింహారావు, అమరవరపు సాగర్, జాషువా, నవ్య, అనూష, దీప, స్వాతి పాల్గొన్నారు.



# నీటి పై రేవంత్ రెడ్డి చంద్రబాబు చీకటి ఒప్పందాలు సాగవు

**- ఒగ్గు శివ కుమార్**

భువనగిరి జిల్లా బ్యూరో



భువనగిరి జాగృతి, నవ భరత్ కళాశాలలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమంగా గోదావరి జలాలను బనకచర్లకు తరలించుకుపోతున్న విషయాన్ని విద్యార్థులకు బీఆర్ఎస్వీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివకుమార్ కరపత్రాలు పంపిణి చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఒగ్గు శివ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకున్నదే నీళ్ళు, నిధులు, నియామకాలు అనే నినాదం మీదనే తెలంగాణ ఉద్యమం జరిగిందని సాదించుకున్న రాష్ట్రాన్ని తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మళ్ళీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పటి పరిస్థితులను తీసుకోచ్చారని చంద్రబాబు, రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందాలకు చరమగీతం పాడే విధంగా గోదావరిలో తెలంగాణ నీటి హక్కులను కాపాడుకోవాలంటే విద్యార్దులు అందరూ చైతన్యం అయి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని విద్యార్దులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, భువనగిరి మండల అధ్యక్షులు కనకాల మహేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి మున్నా, ఏర్పుల అరవింద్, భువనగిరి మండలం యూత్ అధ్యక్షుడు ముల్లె నాగేంద్రబాబు, బిఆర్ఎస్వి బీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, రాసాల రమేష్ యాదవ్, పల్లెపాటి నరసింహ, కొంగల వంశీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలి

**శ్రీ చైతన్య ప్రిన్సిపల్ పెద్దన్న**



భువనగిరి, మేజర్‌న్యూస్ : పాఠశాలలలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలి, చెట్ల వల్ల ఆక్సిజన్ వాయు సంభవించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలేని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో బాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులచే మొక్కలు నాటించి వాటియొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలు పర్యావరణానికి ప్రాణ రక్ష కావాలని మానవుని మనుగడకు అవి జీవన ఆధారాలని అన్నారు. వృక్షాల వల్ల కలిగే లాభాల గురించి, స్వచ్ఛమైన ఆక్సిజన్ వాయు వస్తుందని, విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీధర్, ఎజిఎం వీరరెహ్మాన్, కోఆర్డినేటర్ అలీ, ప్రిన్సిపాల్, డీన్ శేఖర్,ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దోమల నివారణకై ప్రతి వార్డులో స్ప్రే



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 51వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ జి.రామలింగం వివిధ వార్డులలో పర్యటించి ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది అని తెలిపారు. వార్డు వార్డులో అనగా వార్డు నెం.2, 6, 19, 20, 21, 33 లలో యందు తడి చెప్తా అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి మరియు పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది. ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం, నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తా చెదారమును శుభ్రం చేయడం జరుగుతుంది. దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు, ఇతర పరిసరాలలో ఉన్నటువంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది అని తెలిపారు. కమర్షియల్ అసెస్మెంట్ కలిగియుండి ట్రేడ్ లైసెన్స్ లేని వాటిని గుర్తించి అటు గుర్తించిన వాటికి వెంటనే జరుగుతున్నది అని అన్నారు.అదేవిధంగా భువన్ సర్వే కార్యక్రమంలో భాగంగా అండర్ అస్సెస్డ్ వాటిని గుర్తించి వాటి యొక్క కొలతలు తీసుకుని భువన్ సాటిలైట్ యాప్ ద్వారా ఆన్లైన్ చేయొచ్చు పన్నులు విధించడం జరుగుతుంది తెలిపారు. ఇటి కార్యక్రమంలో రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్స్, శానిటరి ఇన్స్‌పెక్టర్, వార్డు ఆదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ సభ్యత్వం కార్యకర్తలకు అండ

**జడల అమరేందర్ గౌడ్**



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : గత కొన్ని నెలల క్రితం భువనగిరి పట్టణంలో 8వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన రాచమల్ల భార్గవ తేజ యాక్సిడెంట్‌లో మరణించడం జరిగింది దానికిగాను బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం యొక్క ఇన్సూరెన్స్ 2,00,000 రూపాయల చెక్కును మంగళవారం భువనగిరి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా భార్గవ తేజ తల్లి సరోజాకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ గారు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, మాజీ కౌన్సిలర్ కాజా ఆజీమోద్దీన్, 8వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు రాచమల్ల సుదర్శన్ పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలి




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌ఃఈ నెల 23వ తేదీన జరగబోయే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిడిఎస్‌యూ డివిజన్ నాయకులు మాతంగి విజయ్ అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలన్నారు. ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకవస్తామని చెప్పి నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఒగ్గు అన్వేష్, షేక్ దావీద్, గణేష్, రోహిత్ సాయి, సాయిరాం పాల్గొన్నారు.

**నేరేడుచర్ల ః** ఈ నెల 23వ తేదీన రాష్ట్ర వ్యాప్త వామపక్ష విద్యార్థి సంఘాల బంద్



కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల యజమాన్యాలు సహకరించి విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమ్రరాజు వెంకట్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానికంగా జరిగిన ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 8వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గపు విధానాలకు నేటి ప్రభుత్వం చరమగీతం పాడాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో పరికె భరత్, జయంత్, వివేక్, నక్క వెంకట్, షేక్ సైదా పాల్గొన్నారు.

# సూర్యాపేటలో దారుణం..

## వాట్సప్ చాటింగ్ వివాదంతో వ్యక్తి దారుణ హత్య



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః పద్మశాలి వాట్సప్ గ్రూప్‌లో వచ్చిన ఒక మెసేజ్‌కు క్లాప్స్ ఇమోజీ పెట్టినందుకు చాటింగ్ వివాదం సృష్టించి వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన సూర్యాపేట పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. మృతుడి కుమార్తె మానుపూరి అమూల్య, పలువురు పద్మశాలి సంఘం నాయకులు తెలిపిన వివరాల ప్రకారం పద్మశాలి సంఘం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఒక వర్గం వారి మెసెజ్‌కు స్పందనగా సూర్యాపేట పట్టణానికి చెందిన మానుపూరి కృపాకర్ (50) క్లాప్స్ ఇమోజీ పెట్టారని తెలిపారు. దానిని వ్యతిరేకిస్తూ శ్రీరాముల రాములు, అతని కుమారుడు శ్రీరాముల ధనుంజయ్‌లు ఫోన్‌లో తీవ్ర దుర్భాషలాడినట్లు వివ రించారు. ఇట్టి విషయమై మంగళవారం ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సూర్యాపేట పట్టణంలోని పొట్టిశ్రీరాముల సెంటర్ వద్ద గల పద్మశాలి భవన్‌కు వెళ్ళగా అక్కడే కాపుకాసిన శ్రీరాములు రాములు, అతని కుమారుడు శ్రీరాముల ధనుంజయ్‌లతోపాటు మరికొంత మంది అతనిపై దాడిచేసినట్లు తెలిపారు. వారి దెబ్బలకు తాళలేక మానుపూరి కృపాకర్ మరణించినట్లు వివరించారు. దాడి చేసి కృపాకర్ మృతికి కారణమైన వారిపై చట్టపరంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు, పలువురు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై బాధిత కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సూర్యాపేట పట్టణ సిఐ తెలిపారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః లింగ నిర్ధారణ చేయటం చట్టరీత్యా నేరమని అది ఎవరు చేసిన, ఎవరు సహకరించిన చట్టరీత్యా తీవ్ర పరిణామాలకి గురికావల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఆథారిటి కమిటిలో జిల్లా జడ్జి లక్ష్మి శారద, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిసిపిఎన్‌డిటి చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌ల ప్రకారం అర్హత లేని వారు హాస్పటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్‌లు నిర్వహించరాదని ఆదేశించారు. జిల్లాలో 44 స్కాన్ సెంటర్‌లు పని చేస్తున్నాయని, అర్హత లేకుండా నిర్వహిస్తున్న మూడు స్కాన్ సెంటర్‌లను సీజ్ చేయటం జరిగిందని వారిని చట్టం ప్రకారం కోర్టుకి అప్పగించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం బిల్డింగ్ అనుమతులు, ఫైర్ డిపార్టుమెంట్ అనుమతులు ఉన్న హాస్పటల్స్‌కి అనుమతి ఇవ్వాలని, ధరల పట్టిక ప్రతి హాస్పటల్‌లో అలాగే డయాగ్నస్టిక్ కేంద్రాలలో ప్రదర్శించాలని సూచించారు. ప్రైవేట్ హాస్పటల్‌లో జన్మించిన వారి వివరాలు హెచ్‌ఎంఐఎస్ పోర్టల్‌లో ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని సూచించారు. జిల్లా జడ్జి లక్ష్మిశారద మాట్లాడుతూ గర్భస్రావం చేస్తున్న హాస్పటల్స్‌లను, లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్‌లను అధికారులు గుర్తించి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని, పిసిపిఎన్‌డిటి యాక్ట్‌పై ప్రజలకి లీగల్ అవెర్నెస్ కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎంహెచ్‌ఓ పి చంద్రశేఖర్, డిప్యూటి డిఎంహెచ్‌ఓ, పిఓడిఆర్ ఎ.చంద్రశేఖర్, పిఓపిసిపిఎన్‌డిటి నాజియా, ఐఎంఎ మెంబర్ ఆనంద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





మోటకొండూరు, మేజర్‌న్యూస్ ః గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కాటేపల్లి గ్రామంలో సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, ముగ్గుకదిరేణిగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం, ముత్తిరెడ్డిగూడెంలో బస్టాండు, సిసి రోడ్డులు, చాడ గ్రామంలో బీసీ హాల్, పాఠశాల భవనం, చామాపూర్‌లో పాఠశాల కాంపౌండ్ వాల్, తేర్యాలలో సిసి రోడ్లు, వాటర్ ప్లాంట్, పెద్దబావిలో అంగన్‌వాడీ కేంద్రం, అమ్మనబోలులో అంగన్‌వాడీ కేంద్రం, ఇక్కుర్తిలో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీలు, జిల్లా పరిషత్ పాఠశాల కాంపౌండ్ వాల్‌ల శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పనపై అధిక దృష్టి పెడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాల ప్రగతి దిశగా భారీగా నిధులు మంజూరవుతున్నాయని స్పష్టం చేశారు.

***గృహ ప్రవేశంలో యాటపోతు, పట్టు వస్త్రాలు అందజేత..***

కదిరేనిగూడెం గ్రామంలో శ్యామల లక్ష్మి అశోక్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి పట్టువస్త్రాలు, యాటపోతును అందజేశారు. గృహ ప్రవేశ పూజలో పాల్గొని పాలు పొంగించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల శాఖ అధ్యక్షుడు గంగాపురం మల్లేశం, నాయకులు ఎల్లముల సంజీవరెడ్డి, పచిమడ్ల మదర్ గౌడ్, శశిధర్ రెడ్డి, కొంత మోహన్ రెడ్డి, భూమండ శ్రీనివాస్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్‌ఖ, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన డివైఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్ర ణకు



చట్టం తేవాలని అనేక సంవత్స రాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేశాయని, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ. 8 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులను కల్పించాలని, నిధులను కేటాయించాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు ఉచిత బస్‌సౌకర్యం కల్పించాలని, ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్‌ఈపి 2020 రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని సూచించారు. విద్యాసంస్థల బంద్‌కు ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఇందిరాల నరేష్, పట్టణ కమిటీ సభ్యులు పవన్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

# ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్ధం

## తహశీల్దార్ ప్రభాకర్ రావు

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః రాబోయే మూడు నెలల కాలంలో మండలంలో ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు తహశీల్దార్ ప్రభాకర్ రావు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి మండలస్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమావేశంలో ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చిన ఎదుర్కొనేందుకు ప్రభుత్వం, పై అధికారుల సూచనలతో ప్రణాళికలు రూపొందించుకున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సంతోష్ కుమార్, డాక్టర్ భవాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే ధ్యేయంగా బిజెపి కార్యకర్తలు పనిచేయాలని మండల ఎన్నికల ప్రభారి సిహెచ్ ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యధిక స్థానాలలో ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలు కైవసం చేసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జిగా రామినేని కృష్ణయ్య, సంకలమద్ది సత్యనారాయణలను నియమించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి నాయకులు పొలిశెట్టి అంజయ్య, ఆకుల భిక్షం, జనిగల శ్రీను,అనంతు గురవయ్య, యడవల్లి చంద్రశేఖర్, వీరప్రసాద్,నాగసైదులు, కామపాటి రాజు, బాటసారి, చిత్తూలూరి సోమయ్య, రాజు నాయక్, బాలకృష్ణ, రాధాకృష్ణ, కుక్కడపు లక్ష్మయ్య, కర్ణం చంద్రశేఖర్, సుందరి రమేష్, కీత రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలి

చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః కేంద్రంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని బిజెపి రాష్ట నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. మంగళవారం మండలంలోని దొండపాడు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు పత్తిపాటి విజయ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యారెడ్డి మాట్లాడతూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఓటును గెలవాలంటే కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కృషిని వివరించాలన్నారు. ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన, హర ఘర్ జల్ వంటి పథకాలు దేశంలోని కోటి మందికి పైగా లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల మండల ప్రభారీ బాల వెంకటేశ్వర్లు, కాటిబోయిన లింగరాజు,బండారు నాగరాజు, కొమ్ము రమేష్,మామిడి వెంకటేశ్వర్లు, పొల్ల నరసింహారావు, మస్తాన్‌రెడ్డి, భీమన చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు

## ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : గడిచిన 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రాష్ట్రంలో దొరలపాలన ప్రాలదొలి పేదలందరికీ సంక్షేమ ఫలాలు ఇస్తామన్నా హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని బిఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం 62 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 42 మంది సీఎం రిలీఫ్ ఫండ్, 1623 నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి పేద వాళ్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని, చిట్యాల మండలంలో 540 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సూర్యాపేట కేంద్రంగా జగదీశ్వర్ రెడ్డి అనుచరులు రేషన్ బియ్యం దందా చేసేవారని, మంత్రిగా ఉండి జిల్లా అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని తెలిపారు .సన్న బియ్యం ఇస్తున్నందున బిఆర్ఎస్ పార్టీ వాళ్లు రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారని, వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనీసం సీఎం కుర్చీ కన్నా విలువ ఇవ్వాలని అనేవారని ఇప్పుడు బిఆర్ఎస్ వాళ్ళు చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రాన్ని కెసిఆర్ చేతుల్లో పెడితే ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పు చేసి అసెంబ్లీకి రాకుండా మొఖం చాటేస్తున్నారని ఎద్దేవా చేశారు. నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, డిసిసిబి వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మార్కెట్ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, వేలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్, అంతటి వెంకటేశం, బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్, ఎద్దులపురి కృష్ణ, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, ఎస్.కె ఇబ్రహీం, జంపాల వెంకన్న, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

## - ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో మంగళవారం మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ జ్వరాల బారిన పడిన కుటుంబాల్ని ఇంటింటికి వెళ్లి పరామర్శించరు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయల్ మాట్లాడుతూ గత సంవత్సరం పారిశుద్ధ లోపంతో అనేక కుటుంబాలు జ్వరాన బారిన పడి అనేక ఇబ్బందులకు గురి కావటం జరిగింది. మరల అది పునరావృత్తం కాకుండా గ్రామంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరి ఇంటి వద్ద వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మురుగునీరు నిల్వ ఉండటం వలన దోమలు, ఈగలు వ్యాపించి డెంగు మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది కనుక జాగ్రత్తలు పాటించాలని మురుగునీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే నీటిని తొలగించాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించడం జరిగింది అదేవిధంగా గ్రామంలో ఉన్న పల్లె దవఖానాని సందర్శించి గ్రామంలో జ్వరం బారిన పడిన వారి పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్ రావు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లేపల్లి వినయ్, కోట ప్రవీణ్, అధికారులు తాడ్వాయి గ్రామ కార్యదర్శి రాము, ఏపీఓ డిపిఎమ్ఓ అమరేందర్, కోదాడ సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్ డాక్టర్ వైష్ణవి ఏఎన్ఎం సుచరిత పావని ఆశ వర్కర్లు మయూరి కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నగా వ్యవసాయం చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్‌తో దమ్ము చేసి మహిళలతో కలిసి నాట్లు వేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులతో కలిసి వ్యవసాయ చేయడం చాలా సంతోషంగా ఉంది. రైతన్నల కష్టాన్ని మనం రైతుగా మారినప్పుడే పూర్తిగా అర్థం అవుతుంది అని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర కిలయం అని అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుంచి రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రైతు ప్రభుత్వంగా రైతుల పక్షాన పనిచేస్తుంది అని అన్నారు.గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా కేవలం వందల ఎకరాలు ఉన్న భూసాములను ప్రభుత్వం ధనంతో పోషించింది అని అన్నారు.కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నేతృత్వంలో మన మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాబినెట్ అందరూ ఏకాభిప్రాయంతో రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ, బీసీ రిజర్వేషన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇలా అనేక సంక్షేమాలను పేదలకు అందించింది అని అన్నారు. ప్రజా పాలన అందిస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలి. మన చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయం భూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. ఈ ఆకు పూజలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 16,17,555.

# పలు మృతుల కుటుంబాల పరామర్శ

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్





నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కనకటి లక్ష్మయ్య, మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామానికి చెందిన మాజీ రైతు కో ఆర్డినేటర్ గుండు లింగయ్య, యడవల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు వెంకన్న మాతృమూర్తి, బిఆర్ఎస్ నాయకులు పిట్టల సూర్య కుమార్, గాజుల వెంకటయ్య, లింగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొరివి వీరయ్య లు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,నాయకులు ఎస్ ఏ రజాక్,గాజుల తిరుమలరావు, గుగులోతు నర్సింగ్ నాయక్, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, మందడి సోమిరెడ్డి, మహేశ్వరం మల్లికార్జున్,రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్,ఉప్పుల వీరు యాదవ్,కనకటి మహేష్,బిక్కీ బుచ్చయ్య,ముగుల్ల వెంకన్న,మల్లయ్య,నరేష్, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌గ్రో పాఠశాలలో మాక్ పోలింగ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః ప్రజాసౌమ్యంలో ఓటుహక్కు వజ్రాయుదం అని గ్రీన్‌గ్రో పాఠశాల చైరపర్సన్ బండి వీణ అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణంలో విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రచారం చేశారు. అనంతరం ఎన్నికల పర్యవేక్షణ అదికారి యంశ్రీనివాస్‌చే ఎన్నికలు నిర్వహించగా, స్థానిక సంస్థల ఎన్నికలు తలపించేలా విద్యార్థులు క్యూ పద్ధతి పాటించి ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ రెడ్డి మాట్టడుతూ ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలనన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ ఎస్ లక్ష్మి, ఉపాద్యాయులు పాల్గోన్నారు.